ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL


https://epaper.eyyaltynews.in/

మంగళవారం, జూన్ 16, 2026

### ఆర్‌టీఐ పేరుతో బ్లాక్‌మెయిల్ దందాలు చేస్తే నడవది..

## నకిలీ కార్యకర్తపై సుప్రీంకోర్టు ఫైర్!


**ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, జూన్ 16:** సమాచార హక్కు చట్టం అసలు ముచ్చటను పక్కన బెట్టి, కొందరు దీనిని పైసలు వసూలు చేయడానికి, బ్లాక్‌మెయిలింగ్ ధందాలకు వాడుకోవడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గట్టిగనే మండిపడింది. కొంతమంది స్వార్థం కోసం, సొంత లాభాల కోసం ఖరాబ్ లేని, అట్లాంటి వాళ్లను అస్సలు వదిలిపెట్టేది లేదని, కఠిన చర్యలు తప్పవని సుప్రీంకోర్టు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. అధికారులను, ప్రైవేటు వ్యక్తులను భయపెట్టి, బెదిరించి పైసలు వసూలు చేస్తున్నాడనే ఆరోపణలపై ఒక వ్యక్తి వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. "ఇట్లాంటి పనులు చేసేటోళ్లకు సాయం చేయం" అంటూ, నకిలీ కార్యకర్తకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కూడా అత్యున్నత న్యాయస్థానం సాఫ్‌గా నో చెప్పేసింది.






హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం! 2


అయోధ్య బాలరాముడికి అరుదైన కానుక... ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మియజాకి మామిడిపండు సమర్పణ 2


ట్రంప్‌తో చర్చల కోసం ఇరాన్ వినూత్న వ్యూహం.. ఏం చేసిందంటే..! 2


"చేపలు చనిపోయాయని ఇంత పని చేస్తాడా? పాగల్ గాని షాకింగ్ నిర్ణయం!" 3


గోల్నాక కమలానగర్‌లో రాత్రి రాత్రే షెడ్డు కోసం వెలిసిన ఇనుప పిల్లర్లు




# ఈ సారి ఇరిగేషన్ నాలాకే సూటి..
# రంగ్ శాల నిర్వాహకుల 'కబ్జా' యత్నం!

- **అధికారుల నిర్లక్ష్యం.. ఇదే సందు అనుకున్న అక్రమార్కులు!**
- **రాత్రికి రాత్రే షెడ్డు లేపేందుకు స్కెచ్.. అడ్డుకున్న కమలానగర్ బస్తీ జనం!**
- **కబ్జాదారుల వెనుక 'చేయి' వేసిన లోకల్ లీడర్లు.. గోల్నాకలో టెన్షన్.!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16:**
మొన్న గోవింద్ నగర్ లో బొందల గడ్డ ఆక్రమణ ముచ్చట తేలక ముందే ఈ సారి ఇరిగేషన్ నాలాకే సూటి పెట్టారు కబ్జా రాయుళ్లు..అధికారులు రోడ్డు వేస్తారని నాలాను సాఫ్ చేస్తే .. ఆ సందు చూసి అక్రమార్కులు నాలానే మింగేయాలని చూశారు. రాత్రికి రాత్రే షెడ్డు లేపి కబ్జా చేద్దామని ప్లాన్ గీసింద్రు. కానీ, బస్తీ జనం అలర్ట్ కావడంతో ఆ ఆటలు సాగలేదు. గోల్నాక డివిజన్ కమలానగర్ లో రంగ్ శాల (ప్రింటింగ్) ప్రెస్ నిర్వాహకులు .ఇరిగేషన్ నాలాపై అక్రమంగా చేపడుతున్న నిర్మాణాన్ని స్థానిక బస్తీ వాసులు తిప్పికొట్టారు.

**నాలాను చదును జేస్తే.. కబ్జాకు గురి పెట్టింద్రు!**

గోల్నాక డివిజన్ కమలానగర్ కమ్యూనిటీ హాల్ పక్కనే ఈ రంగ్ షాలకు సంబంధించిన పెద్ద గోదాం ఉంది. అయితే.. ఈ గోదాం ముందున్న ఇరిగేషన్ నాలాను రోడ్డు నిర్మాణం కోసం అధికారులు కొద్దిరోజుల క్రితం మట్టిపోసి చదును చేశారు. ఇంకేముంది.. ఇదే అదును అనుకున్నారు రంగ్ శాల నిర్వాహకులు. సర్కారు స్థలంపై కన్నేసి.. ఎట్లయినా సరే దాన్నే నొక్కేయాలని డిసైడ్ అయింద్రు.

**రాత్రికి రాత్రే ఇనుప స్తంభాలు.. అడ్డుకున్న బస్తీ జనం!**

రెండు రోజుల క్రితం చీకటి పడగానే రంగ్ శాల నిర్వాహకులు తమ పని మొదలుపెట్టారు. నాలా స్థలంలో గుంతలు తీయించి, రాత్రికి రాత్రే షెడ్డు వేసేందుకు వీలుగా భారీ ఇనుప స్తంభాలను నిలబెట్టింద్రు. తెల్లారి చూసేసరికి అక్కడ పిల్లర్లు లేవడం చూసి కమలానగర్ బస్తీవాసులు షాక్ తిన్నారు. ఇరిగేషన్ నాలా స్థలంలో మీరేంది నిర్మాణాలు చేసేదని బస్తీ జనం గట్టిగా నిలదీసింద్రు. "ఇది మా సొంత జాగనే.. ఇక్కడ మేం కట్టడాలు పెడితే మీకేంది?" అంటూ రంగ్ శాల నిర్వాహకులు బస్తీ వాసులతో పంచాయితీకి దిగింద్రు. కొట్లాట ముదరడంతో బస్తీ జనం ఐక్యంగా నిలబడి పనులను అడ్డుకున్నరు.

**లీడర్ల అండ.. బస్తీ జనం ఆగం!**

ఈ అక్రమ కబ్జా వెనుక కొందరు స్థానిక లీడర్ల హస్తం కూడా ఉన్నట్లు బస్తీ వాసులు ఆరోపిస్తున్నారు. నాయకులు వెనకుండి నడిపిస్త నేపథ్యనే రంగ్ శాల నిర్వాహకులు ఇంతలా చెలరేగిపోతున్నారని మండిపడుతున్నారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు తమ బాధలను వెళ్లగక్కారు. ఈ రంగ్ శాల గోదాం వల్ల తాము ఇప్పటికే నానా తిప్పలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో గోదాంలో నడిచే ప్రింటింగ్ మిషన్ల వల్ల భారీ శబ్దాలతో పాటు, అక్కడికి వచ్చే భారీ లారీల వల్ల కంటిమీద కునుకు లేదని వాపోయారు. ఇప్పుడు నాలాను కూడా కబ్జా చేస్తే ఇళ్లల్లోకి నీళ్లు రావడం ఖాయమని ఆందోళన చెందుతున్నారు.

**అధికారులు కళ్లు తెరిచేది ఎప్పుడు?**

పగలు, రాత్రి తేడా లేకుండా ఇష్టమొచ్చినట్లు అక్రమ కట్టడాలు లేపుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోవడంపై బస్తీ జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని, ఆ ఇనుప స్తంభాలను పీకేసి, నాలా కాపాడాలని కమలానగర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## బాగ్ అంబర్‌పేట్‌ల కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల పనులు జూషిన..

**- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్..**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16:** బాగ్ అంబర్‌పేట్ రెడ్ బిల్డింగ్ ఏరియాలో కరెంట్ డిపార్ట్‌మెంటోళ్లు ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దగ్గరుండి చూశారు. పాత ట్రాన్స్‌ఫార్మర్ల జాగల పెడుతున్న కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల పనులెట్లా నడుస్తున్నది, ఎప్పటివరకు అయిపోతయ్ అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "మన బస్తీ జనాలకు కరెంట్ కోతలు లేకుండా, మంచిగా కరెంట్ సప్లై అయ్యేటట్టు చూడాలి. పనులన్నీ జల్దీ చేసి పబ్లిక్‌కు ఇబ్బంది లేకుండా చేయాలి" అని అధికారులకు గట్టిగనే చెప్పారు. ఈ కార్యక్రమంలో బస్తీ జనాలు, విద్యుత్ శాఖ అధికారులు కూడా ఉన్నారు.



## బాగ్ అంబర్‌పేట్‌ల వీహెచ్ అన్న బర్త్ డే వేడుకల్లో తొలుపునూరి...

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16:** కాంగ్రెస్ పార్టీ పెద్ద మనిషి, తెలంగాణ సర్కార్ సలహాదారుడు వి. హనుమంతరావు (వీహెచ్) పుట్టిన రోజు సందర్భంగా సంబురాల్లో డీసీసీ ప్రెసిడెంట్ మోతే రోహిత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పుల్ల నారాయణస్వామి, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, అవినాష్, దిలీప్ కుమార్ నేత, గడ్డం లక్ష్మణ్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్, శ్రీకాంత్ నేతతో పాటు మరికొంతమంది నాయకులు పాల్గొన్నారు. వీళ్లంతా వీహెచ్ అన్నకు పూలదండలు వేసి, శాలువాలు కప్పి సత్కారం చేశారు.



## అంబర్‌పేట్‌ల హన్మంతన్న పుట్టినరోజు సంబురాలు..

**బస్తీ జనాలు, లీడర్ల సందడి!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16:** రాష్ట్ర సర్కార్ సలహాదారుడు, కాంగ్రెస్ పార్టీ పెద్ద మనిషి వి. హనుమంతరావు పుట్టిన రోజు వేడుకలు అంబర్‌పేటలోని ఆయన ఇంట్ల మస్తు ఘనంగా జరిగింది. వీహెచ్ అన్నకు బర్త్ డే విషెస్ చెప్పడానికి కాంగ్రెస్ సీనియర్ లీడర్లు, కార్యకర్తలు, ఆయన అభిమానులు భారీగా తరలివచ్చారు. దండలు వేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లీడర్లంతా మాట్లాడుతూ.. "వీహెచ్ అన్న ఎప్పుడూ జనాల కోసమే ఆలోచిస్తాడు. బడుగు, బలహీన వర్గాల కోసం, పేదోళ్ల కోసం నిరంతరం కొట్లాడే మొనగాడు. జనాల సమస్యలపై ఎప్పుడూ పోరాటం చేసే యోధుడాయన" అంటూ ఆయన చేసిన సేవలను యాది చేసుకున్నారు. పుట్టిన రోజు సందర్భంగా వీహెచ్ అన్న ఇంట్ల మంచి కార్యక్రమాలు జరిగాయి. బస్తీలోని పేద మహిళలకు చీరలు పంచారు. అట్లనే స్కూల్ పిల్లలకు నోటు పుస్తకాలు అందించారు. జనాలంతా వీహెచ్ అన్నకు నిండు నూరేళ్లు మంచిగ ఉండాలని దీవెనలు అందించారు.

ఈ సంబురాల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, కోదండ రెడ్డి, శివసేన రెడ్డి, మెట్టు సాయికుమార్, చరణ్ కౌశిక్ యాదవ్, నేటి విద్యాసాగర్, బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాలమాయాదేవి, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, జూల శ్రీనివాస్గౌడ్, కృష్ణ, గాలి అనిల్ కుమార్, మూత రోహిత్, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, బోయ నరేష్, పీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావు, ప్రధానసర్దర్శులు జగధీశ్, సాయి, కైలాష్ తో పాటు లక్ష్మణ్ యాదవ్, బొల్లు కిషన్, నాగభూషణం, ఆడమ్ రాజు, గౌరీ శంకర్, జగదీశ్వర్ గౌడ్, సంజీవ్ ముదిరాజ్, పీసీసీ కార్యదర్శి లక్పతి యాదగిరి గౌడ్, మాజీ కార్పొరేటర్లు పుల్ల నారాయణస్వామి, గరిగంటి రమేష్, దిండి రాంబాబు, పులి జగన్, రామ్మోహన్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## "ఇట్లాంటి దిగజారుడు ముచ్చట్లు వద్దు"..

**- సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి గట్టి కౌంటర్!**

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:**
హైదరాబాద్ మెట్రో రెండో దశ పనులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డం పడుతున్నాడంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ మీద కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి అన్నీ దిగజారుడు మాటలని, నా మీద కావాలనే తప్పుడు కూతలు కూస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో రైలు ముచ్చట తెచ్చి నా మీద బురద జల్లేందుకు చూస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇవాళ ఢిల్లీల మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి.. "దేశంలో మిగతా సిటీల మెట్రోలకు ఎట్లా సాయం చేస్తున్నామో, హైదరాబాద్ మెట్రోకు కూడా కేంద్ర సర్కార్ అట్నే సాయం అందిస్తాం. టెక్నికల్ ముచ్చట్లు, పైసల ఖర్చుల మీద చర్చించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే పనులన్నీ సాగవుతయ్. అంతే తప్ప కిషన్ రెడ్డి



వద్దన్నా ప్రాజెక్టులు ఎక్కడ ఆగవు" అని కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి అనాలోచితంగా, దుందుడుకుగా ఇట్లా మాట్లాడటం అస్సలు బాలేదని, తెలంగాణను డెవలప్ చేయాలనే చిత్తశుద్ధి మాకు మస్తుగా ఉందని చెప్పారు. ప్రధాని మోడీకి గానీ, నాకు గానీ, కేంద్ర సర్కార్‌కు గానీ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఇచ్చే సర్టిఫికెట్లు అస్సలు అవసరం లేదంటూ కిషన్ రెడ్డి ఖరాఖండిగా తేల్చి చెప్పారు.

## ప్రేమ్‌నగర్ బస్తీ పొంటి తిరిగిన విజయ్ కుమార్ గౌడ్..

**ఆఫీసర్లను పిలిపించి నీళ్ల సమస్య ఖతం!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16:**
అంబర్‌పేట్ డివిజన్ ప్రేమ్‌నగర్ కమాన్ గల్లీల అంబర్‌పేట్ తాజా మాజీ కార్పొరేటర్



విజయ్ కుమార్ గౌడ్ తిరిగిండు. బస్తీ జనాలతో కలిసి ప్రేమ్‌నగర్ అంతా తిరిగిన ఆయన.. అక్కడ మంచినీళ్ల తిప్పలు మస్తుగ ఉన్నాయని తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత ఆఫీసర్ స్పాట్‌కు పిలిపించి మాట్లాడారు. జనం నీళ్ల కోసం ఇబ్బంది పడకుండా అక్కడికక్కడే కొత్త మంచినీళ్ల వాల్ ఏర్పాటు చేయమని చెప్పిండు.

అట్లనే ప్రేమ్‌నగర్‌లోని మల్లయ్య గల్లీల డ్రైనేజీ నీళ్లు రోడ్డు మీదికి వచ్చి మురుగు సమస్య ఘోరంగా ఉందని బస్తీ జనాలు చెప్పడంతో.. అధికారులతో మాట్లాడి ఈ సమస్యను జల్దీ ఖతం చేయమన్నడు డివిజన్ల ఎక్కడా కూడా డ్రైనేజీ పొంగకుండా, మరగు వ్యర్థాలను సాఫ్ చేయడానికి గట్టిగనే చెప్పారు.

## నారాయణగూడ ఫ్లై ఓవర్ కాడ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు..

**మ్యాన్‌హోల్‌లోకి మళ్లించి ట్రాఫిక్‌ను క్లియర్ చేసిన కాచిగూడ పోలీసులు!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 16:**
నగరంలో పడుతున్న వర్షాలకు ఎక్కడికక్కడ రోడ్లపై నీళ్లు నిలిచిపోతుంటే.. జనాలు ఇబ్బంది పడుతున్నారని సిటీ ట్రాఫిక్ పోలీసులు నిరంతరం అలర్ట్‌గా ఉంటూ మస్తుగా పనిచేస్తున్నారు. తాజాగా కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణగూడ ఫ్లై ఓవర్ కింద భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, బస్తీ జనాలు నడవడానికి, పోవడానికి తిప్పలు పడ్డారు. ఈ ముచ్చట తెలుసుకున్న కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కౌశిక్ తన సిబ్బందిని అలర్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ కౌశిక్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది.. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా రోడ్డుపై నిలిచిన నీళ్ల దగ్గరుండి మ్యాన్‌హోల్‌లోకి మళ్లించారు. నీళ్లన్నీ డ్రైనేజీలోకి పోయేలా చేసి రోడ్డును సాఫ్ట్ చేయడంతో ట్రాఫిక్



ఇబ్బందులు తప్పాయి. ఎప్పుడూ జనాల కోసమే ఆలోచిస్తూ, వర్షంలోనూ అప్రమత్తంగా ఉండి డ్యూటీ చేసిన కాచిగూడ ట్రాఫిక్ పోలీసుల పనితీరును చూసి వాహనదారులు, స్థానిక జనాలు "శభాష్ పోలీస్" అంటూ మెచ్చుకుంటున్నారు.

## అంబర్‌పేట్‌ల చాయ్ తాగుతానని పోయి.. ముసలాయన అదృశ్యం..



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16:** అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పటేల్ నగర్ కు చెందిన కె. బాలకృష్ణయ్య (72) అనే ముసలాయన ఈ నెల 14 తారీఖు నాడు మధ్యాహ్నం ఒకటిన్నర గంటల టైంలలో ఇంటికాడ ఉంటే చాయ్ దుకాణానికి పోయి వస్తానని చెప్పి బయలుదేరిండు. అప్పటి నుండి ఇప్పటివరకు ఆయన మళ్ల ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కంగారుపడ్డ కుటుంబ సభ్యులు చుట్టుపక్కల అంతా వెతికినా లాభం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ముసలాయనకు కొంచెం మైండ్ ఖరాబ్ ఉండటంతో పాటు, కొన్ని సందర్భాల్లో మతిమరుపు కూడా ఉందని ఆయన ఇంట్లోళ్లు చెప్తున్నారు. ఫోటోలో కనిపిస్తున్న ఈ వృద్ధుడి జాడ ఎవరికైనా కనిపిస్తేనో, లేదంటే ఆచూకీ తెలిస్తేనో వెంటనే ఆలస్యం చేయకుండా అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఇన్ స్పెక్టర్ టి.కిరణ్ కుమార్ కోరారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# భారీగా లాభపడ్డ స్టాక్ మార్కెట్లు.. 544 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** భారతీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల మంగళవారం భారీగా లాభపడ్డాయి. వరుసగా మూడో సెషన్‌లోనూ లాభాలు పొందడం విశేషం. సెన్సెక్స్ 544 పాయింట్లు, నిఫ్టీ 135 పాయింట్లు లాభపడ్డాయి. హార్ముజ్ జలసంధి తెరిచి ఉంచడం, ఇరాన్–అమెరికా మధ్య శాంతి ఒప్పందం మార్కెట్‌కు లాభాలు తెచ్చిపెట్టాయి. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 544.15 పాయింట్లు లాభపడి 76,808.48 పాయింట్ల వద్ద ముగిసింది.ఎన్ఎస్ఈ నిఫ్టీ50 కూడా 135.25 పాయింట్లు లాభపడి, 23,989.15 పాయింట్ల వద్ద ముగిసింది. 24,000 మార్క్‌కు నిఫ్టీ దాదాపు 11 పాయింట్ల దూరంలో నిలిచిపోయింది. గత మూడు సెషన్ల కలిపి సెన్సెక్స్ 4 శాతం, నిఫ్టీ 3.6 శాతం లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 2.57 శాతం తగ్గింది. బ్యారెల్ క్రూడాయిల్ ధర 81.03 డాలర్ల వద్ద ట్రేడయింది. అలాగే, డబ్ల్యూటీఐ క్రూడాయిల్ ధర కూడా 2.71 శాతం తగ్గింది. బ్యారెల్ క్రూడాయిల్ ధర 78.56 డాలర్ల వద్ద కొనసాగింది. ఆసియా మార్కెట్లు కూడా మంగళవారం 0.8 శాతం లాభాలు పొందాయి. రూపాయి కూడా స్వల్పంగా లాభపడింది.








# సన్న వడ్ల రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్..

## వ్యవసాయ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయ శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సాంకేతికత వినియోగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో బోనస్ అందించే ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించడంతో పాటు రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని ఆదేశించారు. సన్న వడ్లు పండించే రైతుల పూర్తి వివరాలను సేకరించాలని, ధాన్యం దిగుబడులపై వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో అమలు చేస్తున్న పైలెట్ ప్రాజెక్టును మరింత విస్తరించాలని ముఖ్యమంత్రి సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని పెంచాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను వ్యవసాయ సేవల్లో ఉపయోగించాలని చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించి, విత్తనాల సరఫరా నుంచి ధాన్యం కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# కళాకారులు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు: మంత్రి జూపల్లి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** డప్పు, బ్యాండ్ వాయిద్య కళాకారులు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బ్యాండ్, వాయిద్య కళాకారుల రాష్ట్ర సదస్సు నిర్వహించారు.

బ్యాండ్ కళాకారులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ.1,000 కోట్ల నిధి కేటాయించాలని ఈ సదస్సులో డిమాండ్ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో డప్పు, బ్యాండ్ వాయిద్యాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఉత్సవాలు వంటి ప్రతి కార్యక్రమంలో వీటి ప్రాధాన్యం ఎంతో ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ కళాకారులు కీలక పాత్ర పోషించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా చాలామంది కళాకారులు సరైన గుర్తింపు, ఆదరణ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.




కళాకారుల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని, బ్యాండ్ కళాకారులకు పెన్షన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గుర్తింపు కార్డులు జారీ చేయడం, శిక్షణ కేంద్రాల కోసం స్థలాలు కేటాయించడం వంటి అంశాలపై కూడా చర్యలు చేపడతామని తెలిపారు. కళాకారుల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలపై చర్చించి, ముఖ్యమంత్రితో కూడా మాట్లాడతానని చెప్పారు..



# హైదరాబాద్‌లో ‘డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ’..

## రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** భాగ్యనగరంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ ఐకాన్‌గా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవార్థం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఒక ప్రముఖ రహదారికి ‘డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ’గా నామకరణం చేయనున్నారు. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న ప్రస్తుత ‘యూఎస్ కాన్సులేట్ రోడ్డు’ను ఈ పేరుతో మార్చనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. జూన్ 23న ఈ రోడ్డును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్నారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం (జులై 4)కి ముందే జరగనున్న ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్, పలువురు ఉన్నతాధికారులు, దౌత్యవేత్తలు, ఐటీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఐటీ రంగానికి, ఆర్థిక వృద్ధికి అమెరికా అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా, అలాగే ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు గాను ట్రంప్ పేరును ప్రతిపాదిస్తూ గతంలో రేవంత్‌రెడ్డి చేసిన ఆలోచన ఇప్పుడు కార్యరూపం దాల్చింది.

# ప్రధాని మోదీకి స్లోవేకియా అత్యున్నత పౌర పురస్కారం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన




గౌవరం దక్కింది. స్లోవేకియా పర్యటకు వెళ్లి ఆయనను ఆ దేశ అత్యున్నత పౌరు పురస్కారంతో సత్కరించింది. రాజధాని బ్రటిస్లావాలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని ‘ది ఆర్డర్ ఆఫ్ ది వైట్ డబుల్ క్రాస్’ను ప్రధాని మోదీకి అవార్డును ప్రదానం చేశారు. మరోవైపు ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి మద్దతు ప్రకటించింది. అవార్డు స్వీకరించిన అనంతరం ప్రధాని మోదీ తన ఎక్స్?లో పోస్ట్? చేశారు. ఈ గౌరవాన్ని స్లోవేకియా ప్రజలు, ప్రభుత్వం తనపై చూపిన అభిమానానికి ప్రతీకగా అభివర్ణించారు. ఈ పురస్కారం భారతదేశంలోని 140 కోట్ల ప్రజలకు చెందినదేనని పేర్కొన్నారు. భారత్–స్లోవేకియా మధ్య ఉన్న చిరకాల స్నేహ బంధానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ఈ గౌరవం రెండు దేశాల ప్రజలను కలిపే విశ్వాసం, స్నేహం, పరస్పర గౌరవానికి నిదర్శనమని చెప్పారు. భవిష్యత్ తరాలు కూడా ఈ ప్రత్యేక సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

# అయోధ్య బాలరాముడికి అరుదైన కానుక...

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మియజాకి మామిడిపండు సమర్పణ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** అయోధ్యలో ఒక అరుదైన, భక్తిపూర్వక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడి రకంగా పేరొందిన జపాన్‌కు చెందిన ‘మియాజాకి’ని అయోధ్య రాముడికి నైవేద్యంగా సమర్పించారు. ‘ఎగ్ ఆఫ్ ది సన్’ అని కూడా పిలిచే ఈ పండును స్థానిక రైతు ఒకరు తన తోటలో పండించి, తొలి ఫలాన్ని రాముడికి అర్పించడం విశేషం.అయోధ్యకు చెందిన ఓంప్రకాశ్ సింగ్ అనే రైతు సుమారు రెండేళ్ల క్రితం ప్రయోగాత్మకంగా



మియాజాకి మొక్కను నాటారు. అయోధ్య వాతావరణంలో ఈ రకం పెరుగుతుందో లేదోనని ఆయన చేసిన ప్రయోగం విజయవంతమైంది. ఈ సీజన్‌లో ఆయన తోటలో సుమారు డజను పండ్లు కాశాయి. స్థానిక సంప్రదాయం ప్రకారం, సీజన్‌లో పండిన తొలి పండును విక్రయించడానికి లేదా తినడానికి ముందుగా తులసి దళంతో పాటు భగవంతుడికి సమర్పించారు.అంతర్జాతీయ మార్కెట్లో మియాజాకి మామిడి పండ్ల ధర కిలోకు రూ. 2.5 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు ఉంటుంది. దీని ప్రకారం ఒక్కో పండు ధర సుమారు లక్ష రూపాయలు వరకు పలుకుతుంది. చూడటానికి రూబీ ఎరుపు రంగులో ఉండే ఈ పండు అద్భుతమైన తీపితో పాటు పీచు లేకుండా ఉండటం దీని ప్రత్యేకత.

# కాంగ్రెస్ వైఖరిపై బండి సంజయ్ నిప్పులు..

## తెలంగాణకు రూ. 10 లక్షల కోట్లు కేటాయించామని వెల్లడి

**ఇయ్యాల్టి న్యూస్, కరీంనగర్ , జూన్ 16:** తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే ప్రసక్తే లేదని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోకి అక్రమంగా చొరబడిన వలసదారుల గురించి కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందో సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. అక్రమ వలసదారులతో ఇక్కడి ముస్లిం సమాజాన్ని పోల్చడం ద్వారా కాంగ్రెస్ వారిని అవమానిస్తోందని, తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.గత పన్నెండేళ్లలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్రం ఏకంగా రూ. 10




లక్షల కోట్లు కేటాయించిందని వెల్లడించారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ల అభివృద్ధికి వేల కోట్లు ఇచ్చామన్నారు. రాష్ట్రం వేగంగా దూసుకుపోవాలంటే ‘డబుల్ ఇంజన్ సర్కార్’ రావాలని, ఈసారి ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వాలని ప్రజలను కోరారు.

# పిల్లల గుడ్లు, పప్పుల్లో రూ.2 వేల కోట్ల స్కామ్..హరీశ్ రావు ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్‌గా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విమర్శల డోస్ పెంచాయి. తాజాగా జరిగిన బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురుకుల పాఠశాలల టెండర్లలో ఏకంగా రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ విసిరిన సవాళ్లకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. గురుకులాల్లో యూనిఫాంలు, ట్రైల కోసం రూ. 1,200 కోట్లు.. ఉప్పులు, పప్పులు, చికెన్, గుడ్ల కోసం రూ. 800 కోట్లకు టెండర్లు పిలిచారని, ఈ రెండు కలిపితేనే రూ. 2,000 కోట్లు అవుతుందని లెక్కలు చెప్పారు. తమ



శాఖల్లో ఏం జరుగుతుందో కూడా తెలియని స్థితిలో మంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు. చివరకు గురుకులాల్లో చదువుకునే పేద పిల్లలకు పెట్టే గుడ్లు, పప్పుల్లో కూడా స్కామ్ చేస్తారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.



# జూలై 15 వరకు జర్నలిస్టుల అక్రెడిటేషన్ల గడువు పొడిగింపు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూలై 15 వరకు పొడిగిస్తూ తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో–252, దాని సవరణ జీవో–103ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిపిన హైకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్‌తో పాటు మరికొందరు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు అక్రిడిటేషన్‌కు సంబంధించిన సౌకర్యాలను కొనసాగించాలని పిటిషనర్లు కోరగా.. వారి తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున స్పెషల్ అడ్వకేట్ జనరల్ ప్రభుత్వ వైఖరిని కోర్టుకు వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం హైకోర్టు ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని నిర్ణయిస్తూ తదుపరి విచారణను జూలై 22కు వాయిదా వేసింది.

## నీట్ రీ-ఎగ్జామ్- పేపర్ లీక్ వదంతులను నమ్మొద్దు:ఎన్ టీ ఐ సూచన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** నీట్–యూజీ 2026 రీ–ఎగ్జామ్‌కు సమయం దగ్గరపడుతున్న తరుణంలో నేషనల్? టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అలర్ట్ జారీ చేసింది. ప్రశ్నా పత్రాల లీకేజీ వదంతులను నమ్మవద్దని విద్యార్థులను సూచించింది. అలాగే, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే ఫిర్యాదు చేయాలని అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను కోరింది. నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే, మోసపూరిత ప్రచారాలకు అడ్డుకట్ట వేయడానికి ఎన్‌టీఏ ఒక



ప్రత్యేకమైన ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఎవరైనా ఎగ్జామ్ ప్రశ్నాపత్రాలు ఇస్తామని డబ్బులు అడిగినా, లేదా లీక్ అయిందని తప్పుడు ప్రచారం చేసినా నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొంది. అటువంటి మోసగాళ్లపై సైబర్ క్రైమ్ పోలీసుల సహాయంతో కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టీఏ హెచ్చరించింది.

# ఇకపై ప్రిస్క్రిప్షన్ ఉండేనే దగ్గు మందు..

## కేంద్రం సంచలన నిర్ణయం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** దేశంలో సిరప్ ఆధారిత ఔషధాల విక్రయాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దగ్గు మందు వంటి సిరప్‌లను కెమిస్ట్‌లు నేరుగా వినియోగదారులకు విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. దగ్గు మందు కొనుగోలు చేయాలంటే డాక్టర్ చీటీ తప్పనిసరి చేసింది. ఈ మేరకు 1945 ఔషధ నిబంధనల్లో మార్పులు చేస్తూ కేంద్ర ఆరోగ్యశాఖ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఇప్పటివరకు తయారీ, విక్రయం, పంపిణీకి సంబంధించి కొన్ని



మినహాయింపులు ఉన్న ‘షెడ్యూల్ కె’ జాబితా నుండి సిరప్‌లను ప్రభుత్వం తొలగించింది. ఈ నిర్ణయం వల్ల ఇవి ఇకపై ‘ఓవర్–ది–కౌంటర్’ విక్రయాల పరిధిలోకి రావు.

# ట్రంప్‌తో చర్చల కోసం ఇరాన్ వినూత్న వ్యూహం.. ఏం చేసిందంటే..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో జరిగిన శాంతి చర్చల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహారశైలిని ఎదుర్కోవడానికి ఇరాన్ ఒక అసాధారణమైన మార్గాన్ని అనుసరించినట్లు సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ట్రంప్ మానసిక స్థితిని అంచనా వేయడానికి, ఆయన ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి ఇరాన్ ఇద్దరు సీనియర్ సైకాలజిస్టుల సహాయం తీసుకున్నట్లు ఒక కథనం వెల్లడించింది. ట్రంప్ ఎప్పటికప్పుడు మారే స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, చర్చల ప్రక్రియను సులభతరం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



ఈ విషయంపై ఇరాన్‌కు చెందిన ఒక అధికారి మాట్లాడుతూ.. “ట్రంప్ ప్రవర్తనలో మానసిక రుగ్మత ధోరణులు ఉన్నాయని మేము భావించాము. అందుకే చర్చలకు సంబంధించిన సలహాదారుల బృందంలో ఇద్దరు సీనియర్ సైకాలజిస్టులను చేర్చాము.

వారి సహాయంతో ట్రంప్‌నకు పంపే సందేశాలను జాగ్రత్తగా రూపొందించాము” అని పేర్కొన్నారు. ఏప్రిల్‌లో ఇస్లామాబాద్‌లో తొలి విడత చర్చలు ముగిసిన తర్వాత ఇరాన్ ఈ మానసిక నిపుణుల సలహాలు తీసుకోవడం ప్రారంభించినట్లు సమాచారం. ఈ వ్యూహం ఫలించిందని, తమ సలహాదారుల సిఫార్సులను పాటించడం మొదలుపెట్టినప్పటి నుంచి ట్రంప్ స్పందనలో స్పష్టమైన మెరుగుదల కనిపించిందని ఆ అధికారి వివరించారు. భవిష్యత్తులో ఈ చర్చల వివరాలు బయటకు వస్తే, తమ పద్ధతులు ఎంత పకడ్బందీగా ఉన్నాయో స్పష్టమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

RRR ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/




## తెలంగాణ బిడ్డ చివరి కోరిక తీర్చబోతున్న పవన్ కల్యాణ్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రేపు (బుధవారం) తెలంగాణలోని హన్మకొండ జిల్లాలో పర్యటించనున్నారు. రాజకీయ, అధికారిక కార్యక్రమాల కోసం కాకుండా.. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న ఒక చిన్నారి బాలుడి చివరి కోరికను తీర్చడం కోసమే ఆయన ప్రత్యేకంగా ఈ పర్యటనకు వస్తుండటం విశేషం. హన్మకొండకు చెందిన ఒక చిన్నారి బాలుడు గత కొంతకాలంగా ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్నాడు. ఎలాగైనా తన అభిమాన నాయకుడు, నటుడైన పవన్ కల్యాణ్‌ను ఒకసారి ప్రత్యక్షంగా చూడాలన్నది ఆ బాలుడి ఆఖరి కోరికగా మిగిలింది.

ఈ విషయం జనసేనాని దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. రేపు స్వయంగా ఆ బాలుడి నివాసానికి వెళ్లి. పరామర్శించి ధైర్యం చెప్పనున్నారు.

## ‘కల్కి-2’సినిమాలో ఆలియా భట్.. ఏ పాత్రలో నటించనుందంటే?




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న చిత్రాల్లో ‘కల్కి–2’ఒకటి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ ‘కల్కి’కి సీక్వెల్‌గా రాబోతుండటంతో డార్లింగ్ అభిమానులతో పాటు, సినీ సెలబ్రిటీల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. గత కొద్దికాలంగా ‘కల్కి–2’ మూవీకి సంబంధించి సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు షికారు చేస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఇందులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు కొద్ది రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలో ఓ ఆసక్తికరమైన అప్డేట్ బయటకు వచ్చింది. తాజా సమాచారం ప్రకారం.. కల్కి 2’లో అలియా భట్ నటించడం దాదాపు ఖాయమైందని టాక్.

## ‘సింగ్ గీతం’ సినిమాపై ఎన్టీఆర్ ప్రశంసలు..

### 94 ఏళ్ల లెజెండ్ అద్భుతం సృష్టించారంటూ పోస్ట్






**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** టాలీవుడ్ లేజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ ‘సింగ్ గీతం’. ఈ సినిమా జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లో విడుదల కాగా.. విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ దూసుకుపోతోంది. వైజయంతి మూవీస్, స్వప్న బ్యానర్స్‌పై దర్శకుడు నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించగా.. ఇందులోని భావోద్వేగాలు సెలబ్రిటీలను సైతం ఫిదా అయ్యేలా చేస్తున్నాయి. సాధారణంగా సినిమా రిలీజ్‌కు ముందు ట్రైలర్‌ను ప్రమోషన్స్‌లో భాగంగా వదులుతారు.. కానీ ‘సింగ్ గీతం’ టీమ్ మూవీ మేకర్స్ మాత్రం థియేటర్స్‌లోకి వచ్చాక విడుదల చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇప్పటికే ఎంతోమంది సెలబ్రిటీలు ‘సింగ్ గీతం’ సినిమాపై ప్రశంసలు కురిపించగా.. తాజాగా టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ఈ సినిమాను, ట్రైలర్‌ను కూడా చూసి తన ట్విట్టర్ ద్వారా చిత్రబృందాన్ని అభినందిస్తూ ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ‘సింగ్ గీతం’ మూవీ తన హృదయాన్ని కదిలించిందని ఆయన పేర్కొన్నారు.

## రఫ్ఫాడిస్తున్న రాజాసాబ్ భామ.. రిద్ధి కుమార్ ఫొటోలు వైరల్..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** రాజాసాబ్ నటి రిద్ధి కుమార్ తాజాగా స్టైలిష్ ఫోటోలను షేర్ చేసింది.

## వామ్మో నేహా.. చూపించాల్సినవి చూపిస్తూనే పక్క చూపులు !



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోయిన్, హాట్ బ్యూటీ నేహా శర్మ సోషల్ మీడియాలో చేస్తున్న రచ్చ మామూలుగా లేదు. హాట్ అందాలను ప్రదర్శిస్తూ ఇంటర్నెట్ ను షేక్ చేస్తోంది.

## ముద్దు ముద్దుగా.. బొద్దుగుమ్మ ప్రగ్యా నగ్రా

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** ఈ ఫొటోల్లో డిఫరెంట్ యాంగిల్స్‌లో ఫోజులిస్తోంది కోలీవుడ్ నటి ప్రగ్యా నగ్రా. తాజాగా మద్దు ముద్దుగా ఫోజులు ఇస్తూ ఇలా ఫోటోలు షేర్ చేసింది.




## “చేపలు చనిపోయాయని ఇంత పని చేస్తాడా? పాగల్ గాని షాకింగ్ నిర్ణయం!”



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** ఓ వ్యక్తి ఇంట్లో అక్వేరియంలో పెంచుకుంటున్న తన పెట్ చేపలు చచ్చిపోయాయని దారుణానికి పాల్పడ్డాడు. ఫ్యాన్‌కి ఉరిపెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దారుణ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాంటోన్మెంట్ ప్రాంతంలోని బీబీ కా హటాలో రాకేష్ అనే వ్యక్తి కుటుంబం నివసిస్తుంది. ఆయనకు ముగ్గురు కుమారులు. వారిలో కృష్ణకాంత్‌కు చేపలంటే చాలా ఇష్టం. కృష్ణకాంత్ తన ఇంట్లో అక్వేరియంలో చేపలను ఎంతో ప్రేమగా పెంచుకుంటూ ఉండేవాడు. అయితే కుటుంబానికి ఇన్వర్టర్ సౌకర్యం లేకపోవడంతో శుక్రవారం ఉదయం ఎక్కువ సేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో అక్వేరియానికి అవసరమైన గాలి పంపు (ఎయిర్ పంప్) పనిచేయకపోవడంతో చేపలకు ఆక్సిజన్ అందలేదు. ఫలితంగా అక్వేరియంలోని చేపలు మృతి చెందాయి. తాను ఎంతో ప్రేమగా చూసుకున్న చేపలు చనిపోవడంతో యువకుడు తీవ్ర ఆవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ సంఘటన తర్వాత అతడు తీవ్ర మానసిక వేదనకు గురవడంతో కుటుంబ సభ్యులు అతన్ని ఓదార్చి, మనోధైర్యం చెప్పడానికి ప్రయత్నించారు. కానీ అతను ఆ షాక్ నుండి తేరుకోలేకపోయాడు. శుక్రవారం అతను తన గదిలోకి వెళ్లి తలుపులు వేసు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు

## బ్లాక్ మ్యాజిక్ చేసి హోటల్‌లో పలుమార్లు.. ఐఏఎస్ అధికారి భార్యపై ఆమె స్నేహితుడి దారుణం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారి భార్య తనపై అత్యాచారం, బ్లాక్‌మెయిల్, బలవంతపు మతమార్పిడి జరిగినట్లు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రధాన నిందితుడు అయాజ్ మదారేతో పాటు అతని సహచరుడు అమీన్ షేక్‌ను అరెస్టు చేశారు. మతమార్పిడి కార్యక్రమంలో పాత్ర ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక మౌలానా కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఎఫ్ఐఆర్ ప్రకారం.. 2025 ఫిబ్రవరి 8న ఒక హోటల్‌లో అయాజ్ మదారే బాధితురాలి పానీయంలో మత్తుమందు కలిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆమె స్పృహ కోల్పోయిన సమయంలో అభ్యంతరకర ఫోటోలు, వీడియోలు తీసి, వాటిని భర్తకు పంపిస్తానని, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తానని బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ బెదిరింపులతో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా, సుమారు రూ. 4 లక్షలు వసూలు చేసినట్లు బాధితురాలు ఆరోపించింది. ఈ కేసులో వైరల్‌గా మారిన ఒక వీడియో కీలక ఆధారంగా మారింది. వీడియోలో బాధితురాలు ఏడుస్తూ తనను వదిలేయాలని వేడుకుంటుండగా, నిందితుడు మతపరమైన శ్లోకాలు పఠిస్తూ ఆమెపై ఊదుతున్నట్లు కనిపిస్తోంది. అనంతరం తనను బలవంతంగా మతం మార్చుకున్నట్లు ప్రకటించి, అత్యాచార యత్నానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. నిందితుడు తరచూ ఒక ద్రవాన్ని తాగమని బలవంతం చేసి, దానిని హిప్నాసిస్ లేదా క్షుద్రవిద్యగా పేర్కొంటూ తనపై లైంగిక దాడులకు పాల్పడేవాడని తెలిపింది. మే 31న ఆమెను కల్మేశ్వర్‌కు తీసుకెళ్లి, ఒక మౌలానా సమక్షంలో బలవంతంగా మతమార్పిడి చేయించి, ‘నికాహ్’(పెళ్లి) చేసుకున్నట్లు కూడా ఆరోపించింది.

## రూ.40 చాయ్ బిల్లుకు కక్కుర్తిపడి అడ్డంగా బుక్కైన నకిలీ ఐపీఎస్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** రూ. 40 చాయ్ బిల్లుకు కక్కుర్తి పడి అడ్డంగా దొరికిపోయాడు ఓ నకిలీ ఐపీఎస్ ఆఫీసర్. తాను బిల్లు చెల్లించకపోవడమే కాకుండా తనకు రెస్పెక్ట్ కావాలంటూ ఏకంగా పోలీసులపైనే చిందులు చివరకు కటకటాల పాలయ్యాడు. సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్న ఈ ఘటన యూపీలో చోటు చేసుకుంది. నోయిడాకు చెందిన ఓ వ్యక్తి లక్నోలోని ఓ టీ స్టాల్ వద్ద టీ తాగాడు. ఇందుకు రూ. 40 బిల్లు



అయింది. అయితే సదరు వ్యక్తి టీ బిల్లు చెల్లించకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించగా డబ్బులు చెల్లించి వెళ్లాలని షాప్ యజమాని కోరాడు. అయితే తాను డబ్బు చెల్లించేది లేదంటూ మొండికేయడంతో షాప్ యజమాని సమీపంలో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తమకు అందిన ఫిర్యాదుతో అక్కడికి వచ్చిన పోలీసులు డబ్బులు ఎందుకు కట్టడం లేదని ప్రశ్నించారు. దాంతో తాను నోయిడాలో పోస్టింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారినని మీరు నాకు ఎందుకు సెల్యూట్ చేయలేదు? ఐపీఎస్ అయిన తనకు గౌరవించరా అంటూ కానిస్టేబుళ్లపైకి ఎదురు తిరిగాడు.

దీంతో సివిల్ డ్రస్‌లో ఉన్న ఎవరికీ మేము సెల్యూట్ చేయం. నువ్వు నిజంగానే పోలీస్ ఆఫీసర్ అయితే యూనిఫామ్ వేసుకుని రావాలని, నీ ఐడీ కార్డు చూపించాలన్నారు. అప్పుడు మేము నీకు సెల్యూట్ చేస్తాం అంతవరకు కుదరదంటూ కానిస్టేబుల్ ముఖం మీదే చెప్పాడు.



## నా భార్య నాతో పడుకోడానికి భయపడింది..

### నటుడి కామెంట్స్ వైరల్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** కొంతమంది నటులు చేసిన పాత్రలను బట్టి రియల్ లైఫ్ లో కూడా వాళ్ళను అలానే చూస్తారు. ఇక విలన్ పాత్రలు చేసేవారికి బయట కూడా తిట్టడం, ఇంట్లో వాళ్ళు కూడా భయపడటం లాంటి సంఘటనలు గతంలోకి పలువురు నటులు తెలిపారు. తాజాగా అలాంటి సంఘటన బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. పిజ్జా, గుర్గాన్, ఫైటర్, ఇల్లీగల్, ఫ్లెష్, ఇన్సైడ్ ఎడ్జ్.. లాంటి పలు సినిమాలు, సిరీస్ లతో అక్షయ్ బాలీవుడ్‌లో మంచి ఫేమ్ తెచ్చుకున్నాడు. విలన్ పాత్రలు చేస్తూనే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా నటిస్తున్నాడు. తాజాగా ఓ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అక్షయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.

అక్షయ్ ఒబెరాయ్ మాట్లాడుతూ.. ఫ్లెష్ సిరీస్ చూసిన తర్వాత నా భార్య నా పాత్రకు భయపడింది. ఆ సిరీస్ తర్వాత నా భార్య నాతో పడుకోడానికి కూడా ఒప్పుకోలేదు. నాతో బెడ్ పై పడుకోలేదు. తను వేరే గదిలోకి వెళ్లి పడుకునేది. తన భర్తలో ఇంత క్రూరత్వం ఉందా అని ఆమెని ఇబ్బందిపెట్టింది. ఇంతటి భయంకరమైన నటుడు ఉన్నాడా నీలో అని అడిగేది. పర్సనల్ గా అది నాకు ఇబ్బంది అనిపించినా ఒక నటుడిగా సంతోషం వేసింది. ఆ సిరీస్ తర్వాత నా భార్యకు దగ్గరవడానికి ఆ పాత్ర నుంచి బయటకు వచ్చి చాలా కష్టపడ్డాను అని అన్నారు.


ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396